# భారత్‌లో మొట్టమొదటి 'లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్' ప్రారంభం



విశాఖపట్నం, నవంబర్ 2024:

క్యాన్సర్ కేర్‌లో అగ్రగామిగా ఉన్న అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం కోసం భారత్‌లో మొట్టమొదటి 'లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది. ఈ ముందడుగు ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్ (విశాఖపట్నం) సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజీ డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది భారతదేశంలో మొత్తం క్యాన్సర్‌లలో 5.9 శాతం, క్యాన్సర్ సంబంధిత మరణాలలో 8.1 శాతంగా ఉందన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే మెరుగైన చికిత్సకు అవకాశం ఉంటుందన్నారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (ఐఏఆర్సీ) తయారు చేసిన గ్లోబోకాన్ 2020 నివేదిక ప్రకారం.. ఊపిరితిత్తుల క్యాన్సర్ 2020లో దాదాపు 1.8 మిలియన్ల మరణాలతో (18 శాతం) క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణంగా ఉందన్నారు. లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రాం ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ ప్రోగ్రాంకు 50 నుంచి 80 ఏళ్ల వయస్సు, ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలు ఉండటం, లేకపోవడం, ధూమపానం అలవాటు ఎక్కువగా ఉండడం, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న చరిత్ర కుటుం బంలో కలిగి ఉండటం అన్నారు. తక్కువ డోసు కంప్యూటెడ్ టోమోగ్రఫీ ద్వారా మొదటి విడత స్క్రీనింగ్ చేసి, లంగ్ క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించవచ్చన్నారు. తద్వారా జీవన కాలాన్ని గణనీయంగా పెంచవచ్చన్నారు. అయినా, సుమారు 80 శాతం ప్రమాదంలో ఉన్న వ్యక్తులు తమ వైద్యుల తో స్క్రీనింగ్ గురించి చర్చించడం లేదని అధ్యయ నాలు చెబుతున్నాయని తెలిపారు. అధిక ప్రమాదం ఉన్న వ్యక్తులలో అవగాహన పెంపొందించడం, వైద్యులతో ఆచరణాత్మక సంభాషణ కీలకమన్నారు. ఇది లంగ్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు ప్రాణాలను రక్షించేందుకే తోడ్పడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ అవల రవిచరణ మాట్లాడుతూ తగ్గించగలిగే దశలో లంగ్ క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా రోగులకు మెరుగైన చికిత్స అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇది ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు కొత్త ఆశలను కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్ (విశాఖపట్నం) మెడికల్ అండ్ హేమాటో ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అపోలో క్యాన్సర్ సెంటర్ లంగ్ లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టడం భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదకర పెరుగుదలను పరిష్కరించడంలో కీలక దశను సూచిస్తుందని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ తక్కువ మోతాదు సీటీ స్కాన్‌లను ప్రభావితం చేస్తుందన్నారు. రోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ కచ్చితమైన రోగ నిర్ధారణ చేస్తుందని తెలిపారు. క్యాన్సర్‌కు చికిత్స చేయడమే కాదని, వ్యక్తిగత అవసరా లకు అనుగుణంగా జోక్యం, సంపూర్ణ సంరక్షణ ద్వారా జీవితాలను మారుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్స్ (విశాఖపట్నం) మెడికల్ ఆంకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ ప్రదీప్ వెంట్రపాటి మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్యాన్సర్ ఒక నిశ్శబ్ద ముప్పు అన్నారు. ఇది సాధారణంగా ప్రారంభ దశలో గుర్తించబడదన్నారు. ప్రారంభ దశలో గుర్తించడం కీలకమన్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్ ఊపిరితిత్తుల క్యాన్సర్ కేర్ విధానంలో విప్లవాత్మక మార్పులు చేస్తుందన్నారు. రోగి కేంద్రీకృత సంరక్షణతో ముందుగా గుర్తించడం, చురుకైన ఆరోగ్య సంరక్షణతో జీవితాలను రక్షించవచ్చన్నారు. రోగులు కోలుకోవ డానికి ఉత్తమ అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఇది క్యాన్సర్ చికిత్సలో మా నిబద్ధతకు నిదర్శనమన్నారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ (విశాఖపట్నం) సీఓఓ జే రామచంద్ర మాట్లాడుతూ భారతదేశంలో ప్రథమంగా లంగ్ లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించడం పట్ల గర్వంగా ఉన్నామన్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్ ఆంకాలజీ కేర్‌లో నాయకత్వాన్ని ప్రతిఫలించే ఈ విప్లవాత్మక చర్య మాకు ఎంతో గర్వకారణంగా నిలిచిందన్నారు. మా లక్ష్యం కేవలం ప్రాణాలను రక్షించడం మాత్రమే కాదని, ఆరోగ్యం పట్ల అవగాహన, నియంత్రణ కల్పించడం కూడా అన్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ భారతదేశంలో క్యాన్సర్ చికిత్స, అవగాహన పెంచడంలో కట్టుబడి ఉందన్నారు. లంగ్ లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ప్రవేశపెట్టడంతో దేశవ్యాప్తంగా లంగ్ క్యాన్సర్ వ్యతిరేక పోరాటంలో ప్రేరణ కలిగించాలని ఆశిస్తున్నామన్నారు.




## అపోలో హాస్పిటల్స్ అరుదైన రికార్డు

హైదరాబాద్, నవంబర్ 2024:

అపోలో హాస్పిటల్స్ అరుదైన రికార్డు సృష్టించింది. 24 రోజుల్లో 25 క్లిష్టమైన స్లీప్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్రచికిత్సలు చేసింది. ఒకే రోజు రెండు శస్త్రచికిత్సలు చేయడం ప్రపంచంలోనే అరుదైన ఘనతగా చెప్పవచ్చు. అది కూడా 24 గంటలలో డిశ్చార్జితో. డాక్టర్ ధనుంజయ రావు గింజుపల్లి ఆధ్వర్యంలో ఈ రికార్డు స్థాయి శస్త్రచికిత్సలు జరిగాయి. ఈ మేరకు జూబ్లీహిల్స్ లోని అపోలో మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ గింజుపల్లి ధనుంజయ రావు మాట్లాడుతూ మూమెంట్ డిసార్డర్స్ వంటి పార్కిన్సన్స్ వ్యాధి, ఎసెన్షియల్ ట్రెమర్స్, డిస్టోనియా లాంటి వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందిని ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో ఈ వ్యాధుల సంఖ్య అధికంగా ఉన్నాయన్నారు. పార్కిన్సన్స్ వ్యాధి దేశంలో పది లక్షల మందికి పైగా ప్రభావితం చేస్తుందన్నారు. ఇది భారతదేశాన్ని న్యూరాలజికల్ వ్యాధుల ప్రధాన కేంద్రంగా మార్చుతుందని చెప్పారు. దీనిని నివారించేందుకు అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ఫాస్ట్ ట్రాక్ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) శస్త్రచికిత్సను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందులో ప్రత్యేకమైన అస్లీప్ డీబీఎస్ శస్త్రచికిత్స అందుబాటులో ఉందన్నారు. ఇది కచ్చితత్వం, రోగులకు సౌలభ్యంతో విప్లవాత్మకంగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, న్యూరో ఇంటెన్సివిస్ట్ డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్స కచ్చితత్వంతో పాటు అత్యధిక స్థాయిలో భద్రత, సౌలభ్యాన్ని అందిస్తుందని చెప్పారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ తెలంగాణ రీజియన్ సీఈవో వీ తేజస్వి రావు మాట్లాడుతూ ఈ ఫాస్ట్ ట్రాక్, స్లీప్ డీబీఎస్ శస్త్రచికిత్సతో అపోలో వైద్యరంగంలో కొత్త ప్రమాణాలను సెట్ చేసిందన్నారు. కచ్చితత్వం, వినూత్నత, దయతో కూడిన పరిష్కారాలు అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. వరల్డ్ మూమెంట్ డిసార్డర్ డేను నవంబర్ 29న జరుపుతారన్నారు. అపోలో హాస్పిటల్స్ ఈ రంగంలో ఆవిష్కరణలకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. రోగులకు ఆశలను కలిగిస్తూ, చికిత్సా ఫలితాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. అపోలో హాస్పిటల్స్ ఈ రోగులకు అద్భుతమైన సంరక్షణ అందించడంలో ముందు ఉందన్నారు.

# రాప్ ఎకో మోటార్స్ ఎలక్ట్రిక్ ఆటో 'ఈ-రాజా' ఆవిష్కరణ




హైదరాబాద్, నవంబర్ 23, 2024:

రాప్ ఎకో మోటార్స్ తన తొలి ఎల్5 సెగ్మెంట్ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ 'ఈ రాజా'ను ఖైరతాబాద్ లో గల అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ)లో నీటి పారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. 'మేక్ ఇన్ ఇండియా' మిషన్లో తయారైన ఈ ఎలక్ట్రిక్ ఆటోలు ప్రయాణికులు, సరుకు రవాణా వేరియంట్లలో కలవు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ఎనర్జీ స్టడీస్ (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్‌కిరణ్ బిలోలికర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ వాహనాల (ఈవీ) తయారీ, విడి భాగాల రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ చర్యలు ఒకవైపు ఉద్యోగ అవకాశాలను పెంచుతాయని, మరోవైపు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో విద్యుత్ వాహనాలు, క్లిన్ మొబిలిటీ మార్పుల దిశగా ముందుకు నడిపిస్తాయని తెలిపారు. ఇది ప్రయాణీకులు, సరకు రవాణా కోసం విభిన్న విద్యుత్ వాహన మోడల్స్ అందుబాటులోకి వచ్చేలా చేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా రాప్ ఎకో మోటార్స్ సీఈవో ఆర్ బాలకృష్ణన్ మాట్లాడుతూ అత్యాధునిక ఎలక్ట్రిక్ ఆటో ఈ-రాజా విస్తృత పరిశోధన, అభివృద్ధి తర్వాత రూపొందించామని తెలిపారు. 100 శాతం భారతీయ డిజైన్, భాగాలతో తయారయ్యిందన్నారు. ఇది అధిక నాణ్యతతో కూడినదన్నారు. సరసమైన ధరలో లభ్యమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా మెరుగైన నెట్వర్క్‌తో అందుబాటులో ఉందన్నారు. ఇది 3o1 సీటర్ ఆటో అన్నారు. గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగం నడుస్తుందన్నారు. వాహనంలో 8 కేడబ్ల్యు/150 ఏహెచ్ సామర్థ్యంతో ఉన్న బ్యాటరీని మూడు గంటల్లో పూర్తిగా చార్జ్ చేయవచ్చన్నారు. ఒక్కసారి చార్జ్ చేస్తే ఈ ఆటో 120 నుంచి 140 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ వాహనం రెండు వెర్షన్లలో, ఐదు రంగులలో లభిస్తుందన్నారు. కార్గో వెర్షన్‌ను వివిధ రకాల పిక్-అప్ వ్యాన్‌లకు అనుకూలంగా మార్చుకోవచ్చన్నారు. ఉదాహరణకు ఐస్‌క్రీమ్, కుల్ఫీ, కూరగాయలు, మాంస ఉత్పత్తులు (లైవ్ కట్, క్లీన్), బేకరీ ఉత్పత్తుల వంటి వ్యాపార అవసరాల కోసం ఉపయోగించవచ్చని తెలిపారు. ఆధునికతతో కూడిన ఈ ఎలక్ట్రిక్ ఆటో 'మేక్ ఇన్ ఇండియా' ఆత్మను ప్రతిబింబిస్తుందని చెప్పారు. పూర్తిగా స్వదేశీ డిజైన్, భాగాలతో తయారైన ఈ వాహనం ఇప్పుడు ఉన్న పోటీ ధరలో అందుబాటులో ఉందన్నారు. బ్యాటరీని కేవలం మూడు గంటల్లో పూర్తిగా చార్జ్ చేయవచ్చన్నారు. పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రయాణికులు, సరకు రవాణా అవసరాలకు అనుగుణంగా రెండు వెర్షన్లలో కలదన్నారు. ఇది ప్రతిష్టాత్మక ఏఆర్డీ గ్రూప్ ఆధ్వర్యంలో పని చేస్తుందన్నారు. నెలకు 500 పైగా ఎలక్ట్రిక్ ఆటోలు ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న ఈ యూనిట్ ఉత్పత్తి, అత్యుత్తమ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా నిలిచిం దన్నారు. గత ఐదేళ్లుగా ఈ కేంద్రం ప్రయాణికులు, సరకు వెర్షన్లలో లభ్యమయ్యే ఎల్3 సెగ్మెంట్ ఎలక్ట్రిక్ ఆటో రాణీను విజయవంతంగా ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ కేంద్రం ఇటీవల ఎల్5 సెగ్మెంట్ అధునాతన ఎలక్ట్రిక్ ఆటో ఈ-రాజాను పరిచయం చేయడానికి తన సామర్థ్యాలను విస్తరించిందని తెలిపారు. భారతదేశ ఈవీలు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తూ.. స్థిరత్వం, ఆవిష్కరణలకు రాప్ ఎకో మోటార్స్ నిబద్ధతను నిదర్శనమన్నారు.




## ఘనంగా విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 30వ స్నాతకోత్సవం

**హైదరాబాద్, నవంబర్ 2024:**

ప్రపంచంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు సుధీర్ చతుర్వేది తెలిపారు. విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (వీజేఐఎం) 30వ స్నాతకోత్సవాన్ని బాచుపల్లి క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు సర్వం అందుబాటులో ఉన్నట్లు చెప్పాలని ఉందన్నారు. కానీ, నిజాయితీగా చెప్పాలంటే అత్యంత అనిశ్చిత కాలంలో ఉన్నామన్నారు. భౌగోళిక, వాతావరణ, జనాభా, శక్తి సంక్షోభంలో ఉన్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మార్పులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అయితే, ప్రతి సంక్షోభం ఒక ప్రమాదాన్ని, ఒక అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం అంత సులభం కాదన్నారు. దీని కోసం పోరాడాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాలను చేజిక్కించుకోవడానికి కొన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉత్సుకతతో ఉండాలని తెలిపారు. మనలో ఉన్న ప్రత్యేకతను తెలుసుకోవాలన్నారు. దానిని సమర్థవంతంగా ఉపయోగించాలని చెప్పారు. ధైర్యంగా ఉండాలన్నారు. శక్తివంతంగా ఉండాలని తెలిపారు. పాజిటివ్ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. మంచి వ్యక్తిగా ఉండాలని పేర్కొన్నారు. శాంతి దూతగా పేరు తెచ్చుకోవాలన్నారు. పని పూర్తి చేసే వ్యక్తిగా గుర్తింపు పొందాలన్నారు. మార్పు తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి జనరల్ సెక్రటరీ కోడె దుర్గా ప్రసాద్, విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ చైర్మన్ కే హరిశ్చంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.